చినజీయర్‌స్వామి ఆశీస్సులు అందుకుంటున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

చినజీయర్‌స్వామికి జన్మదిన శుభాకాంక్షలు

దేవరుప్పుల, నవంబర్ 3: త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి పుట్టిన రోజు సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం హైదరాబాద్ నగర శివారు ముచ్చింతల్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చినజీయర్‌స్వామికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి స్వామి వారి ఆశీస్సులతోపాటు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నేడు మహాశివుడికి రుద్రాభిషేకం

బచ్చన్నపేట, నవంబర్ 3 : మండల కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం 6 గంటలకు మహాశివుడికి రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి గణపురం ఆనంద్‌స్వామి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు సోమవారం కావడంతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు సకాలంలో కలషంలో నీళ్లు తీసుకురావాలని సూచించారు. రాత్రి 6 గంటలకు ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించాలన్నారు. రాత్రి 7.30 గంటల వరకు ఆలయం తెరిచే ఉంటుందని ఆయన వెల్లడించారు.

మృతుడి కుటుంబానికి నాయకుల పరామర్శ

మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి, నాయకులు

దేవరుప్పుల, నవంబర్ 3: మండలంలోని కడవెండికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పసునూరి సంపత్ కుమారుడు రామ్‌చరణ్ ఆదివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీపీ బస్వ సావిత్రితో పాటు బీఆర్ఎస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సంపత్ కుటుంబాన్ని ఓదార్చారు. పరామర్శించిన వారిలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేశ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, మాజీ కోఆప్షన్ సభ్యుడు మజార్ పాషా, యూత్ నాయకుడు గడ్డం రాజు, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కాశబోయిన నగేశ్ తదితరులు ఉన్నారు

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

తరిగొప్పుల, నవంబర్ 3 : బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కపాడుకుంటామని పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదని జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.50 వేల విలువైన డోర్స్ బహుకరణ

ఆలయానికి డోర్స్ బహుకరిస్తున్న జైహింద్ రాజు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 3 : డివిజన్ కేంద్రంలోని ఆభయాంజ నేయస్వామి ఆలయానికి మాజీ ఎంపీటీసీ అంబటి జైహింద్‌రాజు, నిర్మల దంపతులు రూ. 50 వేల విలువైన టేకు తలుపులను బహుకరించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక రిజర్వాయర్ కట్టపై గల అభయాంజనేయ స్వామి ఆలయానికి పురోహితుడు కలకోట శేషాచారి సమక్షంలో సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా శేషాచారి దాత జైహింద్ రాజు కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్‌రాజు, అంబటి శ్రీనివాస్‌రాజు, హేమంత్‌రాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నేడు విద్యుత్ బకాయిల వసూలు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 3 : డివిజన్ కేంద్రంలో విద్యుత్ బకాయిల వసూలు కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రమేశ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సంబంధిత అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. విద్యుత్ బకాయిల వసూలుకు స్పెషల్ డ్రైవ్ చేపడుతారని రమేశ్ వెల్లడించారు. బకాయిలు చెల్లించని వారి విద్యుత్ కనెక్షన్లను తొలగిస్తామని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు పరిశీలించి బకాయిలు చెల్లించి సహకరించాలని రమేశ్ కోరారు

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్..

- వంద కోట్లకు అమ్ముడు పోయిన వెన్నుపోటు వీరుడు కడియం
- కేటీఆర్‌పై అర్థంలేని ఆరోపణలు
- మాజీ ఎమ్మెల్యే తాటికొండ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జనగామ, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాదిలోపే అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ధ్వజమెత్తారు. రాజకీయ బిక్షపెట్టిన కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచి వంద కోట్లకు అమ్ముడు పోయిన నిక్కృష్టుడు.. బిడ్డకు ఎంపీ టికెట్‌కు ఆశపడిన దుర్మార్గుడు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని మండిపడ్డారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఆయన చేసిన నిందారోపణలు అర్థంపర్థంలేనివని తీవ్రంగా ఖండించారు. ఆదివారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడారు. కేసీఆర్, కేటీఆర్ తాతముత్తాతలు ముందు నుంచే ఆస్తి పరులని, కేటీఆర్ విదేశాలకు వెళ్లి సంపాదించిన డబ్బుతో వ్యాపారం చేశారని గుర్తుచేశారు. సంపద ఎలా పెరిగిందో ఎన్నికల అఫిడవిట్ చదివితే తెలుస్తుందన్నారు. ఒకవేళ సంపదకు మించి ఆస్తులుంటే బయట పెట్టచ్చు.. విచారణ సంస్థల ద్వారా చర్యలు తీసుకోవచ్చన్నారు. 1992లో రాజకీయాలకు వచ్చినపుడు నీ ఆస్తి ఎంత? ఇప్పుడు నీ ఆస్తిపాస్తులు ఎంత..? బయటపెట్టూ 1994లో టీడీపీ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు నీ ఆస్తి గచ్చునేలతో ఉన్న నీ ఇల్లు, కిటికీలకు గోనెసంచులు, డొక్కు స్కూటర్, తెగిపోతుంటే వేసుకునే స్లిప్పర్లు, అయ్యా, అక్కా, అమ్మా, నాన్న అనుకుంటూ అందరి చందాలతో గెలిచావ్..మార్కెటింగ్‌శాఖ మంత్రి అయిన ఆరు నెలలు దాటకముందే అధికారులు దగ్గరుండి రూ.10 కోట్లతో హనుమకొండలో భవంతి కట్టించింది నిజం కాదా అని రాజయ్య ప్రశ్నించారు. 1995లో కడియం మంత్రిగా ఉన్నపుడు ఆయన చేసిన అవినీతిపై ఖల్నాయక్ అనే ఒక పుస్తకం వచ్చిందని డాక్టర్ రాజయ్య గుర్తుచేశారు. అన్ని పార్టీలను, అధినాయకులను వెన్నుపోటు పొడిచిన ఘనచరిత్ర ఉన్న కడియం వల్లే కాంగ్రెస్‌కుకు ముప్పు ఉందని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పతనం కావడానికి శ్రీహరే సూత్రదారి అవుతారని రాజయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో 10 సంవత్సరాలుగా పార్టీని కాపాడుకుంటూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను కడియం చిత్రహింసలకు గురి చేస్తుంటే వాళ్ళు రోడ్లపైకి ఎక్కి ధర్నాలు చేస్తున్నారని అన్నారు. నిన్ను గెలిపించిన ప్రజలను మోసం చేసినందుకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని, నీకు సిగ్గు, శరం ఉంటే బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయి, ఘనపురం ప్రజలు నీకు బుద్ధి చెప్తారన్నారు. కేటీఆర్, కేసీఆర్‌పై విమర్శలు చేస్తే ఖబర్దార్ కడియం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిన్ను నియోజకవర్గంలో తిరగకుండా చేస్తారని హెచ్చరించారు. పార్టీలు మార్చడంలో కడియం హ్యాట్రిక్ వీరుడు.. మెరుపువీరుడని ఎద్దేవా చేశారు. టీడీపీ నుంచి బీఆర్ఎస్‌కు, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు మారిన ఘనుడన్నారు. ఆస్తుల లెక్కలు చెప్పిన తర్వాత కేటీఆర్ పాదయాత్ర చేయాలన్న కడియం వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయమని పేర్కొన్నారు. కేవలం 10 నెలలకే పాదయాత్ర చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది.. రేవంత్‌రెడ్డి ప్రజలకిచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. అధిష్టానం వద్దకు ఇప్పటికే 25 సార్లు రేవంత్ వెళ్లినా ఢిల్లీలో రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ భాగ్యంలేదని.. ఇక్కడ కడియంకు సీఎంను కలిసే ఛాన్స్ దొరుకతలేదన్నారు. బీఆర్ఎస్‌లో గొప్పగా మొదటి బెంచీలో ఉన్న కడియం శ్రీహరి.. కాంగ్రెస్ పార్టీలో ఆఖరి బెంచీకి పోవాల్సి వచ్చిందని ఎద్దేవా చేశారు. త్యాగాల పునాదిపై తాను బీఆర్ఎస్‌లోకి వచ్చానని రాజయ్య అన్నారు. భూములు, వ్యాపార సంస్థలు, పెట్రోల్ పంపు వంటి ఆస్తులు కడియంకు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని ప్రకటన చేసిన కడియం స్వలాభం కోసం ఆ పార్టీలోకి మారి గురువింద గింజ సామెత మాదిరిగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడడం ఖాయమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సెవెల్లి సంపత్, బస్వగాని శ్రీనివాస్, ఆకుల కుమార్, ఉడుగుల భాగ్యలక్ష్మి, మహేందర్‌రెడ్డి, తాటికొండ సురేశ్, కర్రె సోమిరెడ్డి, వై.కుమార్ గౌడ్, కేసిరెడ్డి మనోజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యాశిరీష్‌రెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లావణ్యాశిరీష్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 3 : కష్టపడి పండించిన పంటను దళారులకు కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యాశిరీష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అక్కపల్లిగూడెంలో ఐకేపీ ఆధ్వర్యంలో జైహనుమాన్ మహిళా సంఘం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఏపీఎం కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దళారుల బారి నుంచి రైతులను రక్షించాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. సన్నరకం ధాన్యం క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీపీఎం కవిత, ఏఈవో రేష్మ, పంచాయతీ కార్యదర్శి అవినాష్, మాజీ సర్పంచ్ కడుదుల జ్యోతి నర్సిరెడ్డి, భూపాల్‌రెడ్డి, సీసీ రజిని, యార కొమురెల్లి, యార రమేశ్, స్రవంతి, అనిత, ఇంద్ర, స్వరూప, సుశీల తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

బచ్చన్నపేట, నవంబర్ 3 : మండలంలోని 26 గ్రామాల్లో ఈ నెల 6వ తేదీ నుంచి ప్రభుత్వం చేపట్టే సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలు విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కులగణనతో పాటు సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అధికారులు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తారని తెలిపారు. అధికారులకు ప్రజలు సహకరించి వివరాలు ఇవ్వాలని కోరారు. సర్వే ఫలితాల ఆధారంగానే రానున్న రోజుల్లో సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగిటి విద్యానాథ్, పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, జంగిటి నరేశ్, నల్లగోని బాలకిషన్‌గౌడ్, ఎండీ మసూద్, కోడూరి మహాత్మాచారి, దిడ్డిగ రమేశ్, ఆల్వాల ఎల్లయ్య, అమ్రూజ్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై ధాన్యం అరబొయ్యొద్దు

పాలకుర్తి, నవంబర్ 3: రహదారులపై ధాన్యం అరబోస్తే ప్రమాదాలు జరిగే అవకాశమున్నందున రైతులు దీనిని విరమించుకోవాలని సీఐ గట్ల మహేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో రహదారులపై ధాన్యాన్ని అరబోసిన రైతులకు సీఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు రోడ్లపై ధాన్యం అరబోయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గతంలో ధాన్యపు కుప్పలతో అనేక మంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. రైతులు వెంటనే రహదారులపై ధాన్యపు రాసులను తొలగించాలని ఆయన సూచించారు.

రైతులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి

జనగామ మార్కెట్‌లో కొత్త ఖాతాలతో కొనుగోళ్లు

పూజలు చేస్తున్న మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్

జనగామ, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : జనగామ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆదివారం దీపావళి ముహూర్తాలు నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం ప్రతి ఏడాది దీపావళి పర్వదినం తర్వాత మార్కెట్ ప్రధాన కార్యాలయంలో లక్ష్మీపూజ నిర్వహించి, కొత్త ఖాతా పుస్తకాలకు శ్రీకారం చుడుతారు. ఇందులో భాగంగా బాణాపురం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు, నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు సిద్ధాంతి వేద మంత్రాలతో పూజలు నిర్వహించారు. మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, డైరెక్టర్లు, వ్యాపారులతో కలిసి కొత్త లావాదేవీల ఖాతా పుస్తకాలు, పెన్నులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మార్కెట్ యార్డులో కాంటాలకు ధాన్యం, పెసర, అపరాల బస్తాలు, రైతు సరుకులకు ప్రత్యేక పూజలు చేసి మూరత్ (కొత్త కొనుగోళ్ల)కు శ్రీకారం చుట్టారు.. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ కొల్లూరు నర్సింహులు, డైరెక్టర్లు బోట్ల నర్సింగరావు, నీల మోహన్, నాగబండి రవీందర్, వనపర్తి శ్రీనివాస్, భాష్మియా, బుట్రెడ్డి శ్రీలత, నామాల శ్రీనివాస్, బండ కుమార్, కొండల్‌రెడ్డి, రైస్ మిల్లర్లు, పత్తి మిల్లర్లు, మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎస్.శ్రీనివాస్, సూపర్‌వైజర్ బీ శ్రీనివాస్, బాయిల్డ్ రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పజ్జూరి జయహరి, అడ్డి అసోసియేషన్ అధ్యక్షులు మాశెట్టి వెంకన్న, వ్యాపారులు ద్వారకాదాస్ బజాజ్, మాశెట్టి అశోక్, బచ్చు రమేశ్, దాస ఉపేందర్, బాలిదె ఉపేందర్, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధి కానుగంటి ముత్తయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయ నియోకవర్గాల్లో ఓటర్లుగా నమోదు చేసుకోండి

జనగామ, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానంలో అర్హులైన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత, విజ్ఞాన, వాణిజ్య, ప్రొఫెషనల్, టెక్నాలజికల్ కళాశాలలు (నల్సార్, ఐఎస్‌బీ, ఐఐఐటీ, ఎన్ఐఎఫ్‌టీ), విశ్వవిద్యాలయాల నిర్వహణలోని అన్ని విశ్వవిద్యాలయ కళాశాలలున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన అన్ని ప్రభుత్వ సంస్థలు, ఆయా కేటగిరీలలో ఉన్న విద్యా సంస్థలైన ఉన్నత పాఠశాలలు, ప్రత్యేక పాఠశాలలు (మందకృత్తి, మానసిక వికలాంగులు, దృష్టి లోపాలు ఉన్నవారు, శారీరక వికలాంగులు, సంస్కార పాఠశాలలు, ప్రాచీన పాఠశాలలు), పండిట్ శిక్షణ కళాశాలలు, భౌతిక విద్య కళాశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రాచీన కళాశాలలు, సంస్కృత కళాశాలలు, ప్రగతిశీల సంస్కృత పాఠశాలలు, జిల్లా విద్యా, శిక్షణ సంస్థలు, ఏకీకృత విద్యా పాఠశాలలు, సంగీత, నృత్య కళాశాలలు, వృత్తి సంబంధిత జూనియర్ కళాశాలలు, ప్రాచీన ఉన్నత పాఠశాలలు, అరబిక్ ఉన్నత పాఠశాలలు, అరబిక్ కళాశాలలు, జవహర్ నవోదయ విద్యాలయాలు, తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ సొసైటీ, తెలంగాణ సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్, తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూట్, మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ పర్యవేక్షణలోని విద్యా సంస్థలు, మోడల్ పాఠశాలలు, కేజీబీవీ, ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని ఆంగ్లో ఇండియన్‌పాఠశాల లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఈనెల 6వ తేదీలోపు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



సమ్మయ్యకు అవార్డును అందజేస్తున్న బీర్ల ఐలయ్య

గడ్డం సమ్మయ్యకు పురస్కారం

దేవరుప్పుల, నవంబర్ 3: సాహిత్య, సామాజిక, విద్య, కళా సేవాసంస్థ అయిన అమ్మ యాది ఫౌండేషన్ ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు, పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు జీవన సాఫల్య పుస్కారాన్ని అందజేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లిలో ఆదివారం జరిగిన వేడుకల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ప్రముఖ సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా గడ్డం సమ్మయ్య పురస్కారాన్ని అందుకున్నారు. అమ్మ యాది ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెండెం సత్యనారాయణ, జరసం అధ్యక్షుడు పోరెడ్డి రంగన్న, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పెండెం లక్ష్మి పాల్గొన్నారు.

వెండి చత్రం, చామరాం అందిస్తున్న కాసం శివకుమార్ కుటుంబ సభ్యులు

సోమేశ్వరాలయానికి వెండిచత్రం, చామారం బహుకరణ

పాలకుర్తి, నవంబర్ 3: మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి వెండి చత్రం , చామారాన్ని భక్తులు బహుకరించారు. దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్‌బాబు తెలిపారు. వరంగల్‌కు చెందిన కాసం శివకుమార్, పద్మ, మహేశ్, మౌనిక కుటుంబ సభ్యులు స్వామి వారికి 933గ్రాముల మిశ్రమ వెండితో తయారు చేసిన చత్రం చామారం(గోడుగు, విసన కర్ర)బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి అనిల్ శర్మ, మత్తగజం నాగరాజశర్మ, సరోజిని పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

సత్యనారాయణను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, నవంబర్ 3: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదివారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పరామర్శించారు. చినమడూరులో యూత్ నాయకుడు కాముని నర్సింహస్వామి తల్లి లలిత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని నాయకులు పరామర్శించారు. మాధాపురానికి చెందిన పందెనబోయిన మల్లేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రామరాజుపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు ఉప్పునూతుల ఆనంద్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను నాయకులు పరామర్శించారు. మండల కేంద్రంలో గీత కార్మికుడు ఊడుగు సత్యనారాయణ ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి తీవ్రగాయపడిన నేపథ్యంలో బాధితుడిని నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోతి ప్రవీణ్, ఖాసీం, మైదం జోగేశ్వర్, బండి నర్సింహులు, మాచర్ల బాబు, కారుపోతుల యాదగిరి, దాట్ల యాకన్న, దశరథ, ఉప్పునూతుల నాగరాజు, తోకల రాజు, వినయ్, భరత్, మధు పాల్గొన్నారు

శివాలయంలో కార్తీకమాస పూజలు

దేవరుప్పులలోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

దేవరుప్పుల, నవంబర్ 3: మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు పెద్దిపురం వేంకటేశ్వర శర్మ నేతృత్వంలో అభిషేకాలు కొనసాగించారు. తెల్లవారుజామున 5 గంటల నుంచి శివలింగానికి పూజలు చేశారు. పలువురు భక్తులు మారేడు దళాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి మొక్కులు చెల్లించారు.

కుమార్‌గౌడ్‌కు మాజీ ఎమ్మెల్యే రాజయ్య సన్మానం

కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న రాజయ్య

రఘునాథపల్లి, నవంబర్ 3: మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కుమార్‌గౌడ్‌ను సత్కరి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తనను బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జిగా నియమించడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

మనస్తాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

దేవరుప్పుల, నవంబర్ 3: మనస్తాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని కడవెండిలో జరిగింది. ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కడవెండికి చెందిన పసునూరి రామ్‌చరణ్(17) స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ చదువుతున్నాడు. సెల్‌ఫోన్‌కు అలవాటుపడడంతో గత నెల 24న తండ్రి పసునూరి సంపత్ మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన రామ్‌చరణ్ ఇంట్లో ఉన్న పురుగుల మందుతాగాడు. బాధితుడిని చికిత్సకోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవఖానలో చేర్చగా శనివారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.



శారద పిల్లలకు చెక్కును ఇస్తున్న రాఘవేందర్‌రావు

చిన్నారులకు రూ.లక్షా 25 వేల ఆర్థిక సాయం

పాలకుర్తి, నవంబర్ 3: మండలంలోని వావిలాలకు చెందిన రెడ్డిమల్ల నరేశ్ ఆరేళ్ల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందాడు. నరేశ్ భార్య రెడ్డిమల్ల శారద సైతం ఆనారోగ్యంతో గత నెల 30వ తేదీన మృతి చెందారు. దంపతుల మృతితో వార